


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 359 | ఆగస్టు 30 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335


# ఇంటి గడప దాటని కన్నీళ్లు

- బయటకు చెప్పుకోలేని బాధలు..
- లోపల భరించలేని ఒత్తిళ్లు..
- చివరకు కుటుంబాలను విషాదంలోకి నెడుతున్న పరిస్థితులు



**తెలుగు రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న కుటుంబ విషాదాలు.. సమాజానికి హెచ్చరికగా మారుతున్న సామూహిక ఆత్మహత్యలు**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

అప్పులా.. అనారోగ్యమా.. వేధింపులా? కారణం ఏదైనా కావచ్చు. కానీ సమస్య కంటే పరిష్కారం కనిపించకపోవడమే అసలు విషాదం.ఒక కుటుంబం ఒక్కరోజులో కూలిపోదు. ఒక చిన్న సమస్యతో మొదలైన ఇబ్బంది.. ఆర్థిక ఒత్తిడి, అప్పులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, వేధింపులు.. ఇలా ఒక్కొక్కటిగా పేరుకుపోతాయి. మాటలు తగ్గుతాయి. మనసుల మధ్య దూరం పెరుగుతుంది. బయటకు అంతా బాగానే కనిపించినా.. ఇంటి గడప దాటని కన్నీళ్లు లోపలే పేరుకుపోతుంటాయి.చివరకు 'ఇక మార్గం లేదు'

(మిగతా 2వ పేజీలో..)

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

- ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి
- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం
- భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్
- సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే




## నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో మోదీ తాష్కెంట్‌లో ద్వైపాక్షిక

(మిగతా 2వ పేజీలో..)

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ: గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో

(మిగతా 2వ పేజీలో..)



## సంజీవని ప్రాజెక్టు తదుపరి స్థాయి ఆరోగ్య విప్లవం



- మారుమూల ప్రాంతాల్లోనూ చెంతకే వైద్యం
- రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్
- ఆదివాసీల అభివృద్ధికి ఐదు సూత్రాలు అమలు
- గత పాలనలో బలవంతపు మత మార్పిడులు
- జే బ్రాండ్ల మద్యంతో ఆరోగ్యం నాశనం చేశారు
- గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారు
- ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట...ఇప్పుడొక మాట
- 31న వెలిగొండకు కృష్ణాజలాలు...సెప్టెంబర్ 2న అనకాపల్లికి గోదావరి జలాలు
- అరకు నియోజకర్గం గన్నెలలో సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

(మిగతా 8వ పేజీలో..)

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పర్యటన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా భారత్–ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో సహకారంతో పాటు డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య వంటి కీలక అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మన దునియా,రాజన్న జిల్లా:ఆగస్టు 29



కొత్త కొండ వీరభద్ర స్వామి వారి నక్షత్రమాల ధరించిన అనంతరం వేములవాడలోని భీమేశ్వర స్వామి, వారిని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దర్శించుకున్నారు. శనివారం భీమేశ్వర ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని వారు స్వామివారిని కోరినట్లు వారు తెలిపారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

# ఇంటి గడప దాటని కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

అనే నిస్సహాయత మనసును కమ్మేస్తుంది. అసలు ప్రమాదం మొదలయ్యేది అక్కడే.ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న వరుస కుటుంబ విషాదాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. గోదావరి ప్రాంతంలో పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాద ఘటనపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వేధింపులు, ఆర్థిక లావాదేవీలు,కుటుంబ అంశాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన అసలు కారణాలు దర్యాప్తు, న్యాయ ప్రక్రియలోనే తేలాలి.శ్రీశైలంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందిన ఘటన.. విశాఖలో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడిన విషాదం.. ఇలా వరుస ఘటనలు వెలుగుచూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒక్కో ఘటన వెనుక ఒక్కో కారణం ఉండొచ్చు. కానీ అన్ని ఘటనల్లోనూ ఒక సామాజిక ప్రశ్న మాత్రం మన ముందుకొస్తోంది.

ఒక మనిషి తన సమస్యతో ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితి ఎందుకు వస్తోంది?

అప్పు పెద్దదై ఉండొచ్చు.. ప్రాణం కంటే కాదుఅప్పు కావచ్చు.. వ్యాపార నష్టం కావచ్చు.. అనారోగ్యం కావచ్చు.. కుటుంబ కలహం కావచ్చు.. సమస్య ఎంత పెద్దదైనా మనిషి ప్రాణం కంటే విలువైనది కాదు.అప్పు తీర్చేందుకు సమయం ఉంటుంది. నష్టాన్ని పూడ్చుకునేందుకు మరో అవకాశం ఉంటుంది. కుటుంబ సమస్యను పరిష్కరించేందుకు మార్గాలు వెతకవచ్చు. చట్టపరమైన సమస్యకు న్యాయ సహాయం పొందవచ్చు. అనారోగ్యానికి చికిత్స తీసుకోవచ్చు.కానీ ప్రాణం పోయిన తర్వాత మాత్రం మరో అవకాశం ఉండదు. అందుకే కష్టాల్లో ఉన్న వ్యక్తిని ముందుగా నిలబెట్టాలి. 'ఎందుకు ఇలా చేశావు?' అని ప్రశ్నించే ముందు.. 'నీకు నేనున్నాను' అనే భరోసా ఇవ్వాలి.

అసలు ప్రమాదం.. ఒంటరితనం

కుటుంబ విషాదాలకు కారణాలు వేర్వేరైనా.. వాటిని మరింత తీవ్రం చేసేది ఒంటరితనం.'ఎవరికి చెప్పాలి? ఏం అనుకుంటారు? పరువు పోతుంది.. నా సమస్యను ఎవరూ అర్థం చేసుకోరు' అనే ఆలోచనలు మనిషిని తనలోకే బంధిస్తాయి. బాధను బయటపెట్టకుండా లోపలే దాచుకోవడం సమస్యను పరిష్కరించదు. దాన్ని మరింత భారంగా మారుస్తుంది.అందుకే కుటుంబంలో సంభాషణకు చోటుండాలి. సమస్య వచ్చినప్పుడు నిందలు కాదు.. వినే మనసు ఉండాలి. 'నీ సమస్య నీదే' అనే మాటకు బదులు.. 'ఇది మన సమస్య.. కలిసి పరిష్కరించుకుందాం' అనే భరోసా వినిపించాలి.చాలాసార్లు పరిష్కారం వెంటనే దొరకకపోవచ్చు. కానీ ఒక మనిషి తన సమస్యను చెప్పుకోగలిగే వ్యక్తి ఉన్నాడనే నమ్మకం మాత్రం అతడిని ఆ చివరి నిర్ణయం నుంచి వెనక్కి తీసుకురాగలదు.

పిల్లల తప్పేమిటి?

కుటుంబ విషాదాల్లో అత్యంత హృదయవిదారకమైన కోణం పిల్లల భవిష్యత్తు.పెద్దలు ఎదుర్కొన్న అప్పులు, ఆస్తి వివాదాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల్లో పిల్లలకు ఎలాంటి పాత్ర ఉండదు. అయినా కొన్నిసార్లు వారి జీవితాలే ఛిద్రమవుతున్నాయి.తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు డబ్బుతో ఏ పరిహారం సరిపోతుంది? వారి బాల్యాన్ని తిరిగి ఎవరు తీసుకొస్తారు? తల్లిదండ్రుల ప్రేమకు ప్రత్యామ్నాయం ఏమిటి?ఈ ప్రశ్నలకు సమాధానం లేదు.అందుకే పెద్దల సమస్యలకు పిల్లల భవిష్యత్తు బలి కాకూడదు. ఎంతటి సంక్షోభం ఎదురైనా.. పిల్లల ప్రాణ భద్రత, భవిష్యత్తు ముందుగా గుర్తుకు రావాలి.సహాయం అడగడం బలహీనత కాదుమానసిక ఒత్తిడి గురించి మాట్లాడటానికి ఇప్పటికీ చాలామంది వెనుకాడుతున్నారు. బాధను చెప్పుకోవడం బలహీనతగా భావిస్తున్నారు. నిజానికి అది బలహీనత కాదు.. సమస్యను ఎదుర్కొనే ధైర్యం.ఆర్థిక సమస్యకు నిపుణుల సలహా తీసుకోవచ్చు. చట్టపరమైన సమస్యకు న్యాయ సహాయం పొందవచ్చు. కుటుంబ కలహాలకు కౌన్సెలింగ్ తీసుకోవచ్చు. మానసిక ఒత్తిడి ఎక్కువైతే వైద్య నిపుణులను సంప్రదించవచ్చు.సమస్యను దాచుకోవడం పరిష్కారం కాదు. దానిపై మాట్లాడటం.. సహాయం కోరటం.. పరిష్కారం వైపు తొలి అడుగు.

చావు కాదు.. మరో అవకాశం

జీవితంలో సమస్యలు తప్పవు. కానీ ఏ సమస్యా శాశ్వతం కాదు.ఈరోజు మూసుకుపోయిన దారి రేపు తెరుచుకోవచ్చు. ఈరోజు కనిపించని పరిష్కారం రేపు కనిపించవచ్చు. ప్రాణం ఉంటే మరో ప్రయత్నం చేయవచ్చు. ఓటమి నుంచి బయటపడవచ్చు. అప్పుల నుంచి కోలుకోవచ్చు. సంబంధాలను చక్కదిద్దుకోవచ్చు.అందుకే బాధలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక విషయం స్పష్టంగా చేరాలి.బాధను దాచుకోవద్దు.. పంచుకోండి.ఒంటరిగా మోసుకోవద్దు.. సహాయం అడగండి.

సమస్య నుంచి పారిపోవద్దు.. పరిష్కారం వెతకండి.చావును కాదు.. మరో అవకాశాన్ని ఎంచుకోండి.

చివరికి మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన ప్రశ్న ఒక్కటే.'వాళ్లు కష్టాల్లో ఉన్నప్పుడు.. మనం ఎక్కడ ఉన్నాం?'ఒక కుటుంబం ఒక్కరోజులో కూలిపోదు. దాని వెనుక రోజుల తరబడి పేరుకుపోయిన బాధ ఉంటుంది. చెప్పుకోలేని ఆవేదన ఉంటుంది. ఎవరికీ కనిపించని ఒత్తిడి ఉంటుంది.ఆ మౌనాన్ని మనం ముందే గుర్తించగలిగితే.. బహుశా ఒక విషాదాన్ని ఆపగలిగేవాళ్లం.అందుకే మన చుట్టూ ఉన్నవారిని గమనిద్దాం. వారి మాటల్లోని బాధను వినే ప్రయత్నం చేద్దాం. ప్రవర్తనలో వచ్చే మార్పులను నిర్లక్ష్యం చేయొద్దు. సమస్య మనకు చిన్నదిగా కనిపించినా.. దాన్ని ఎదుర్కొంటున్న వ్యక్తికి అది కొండంత భారంగా ఉండొచ్చు. అవసరమైనప్పుడు ఓ మాట చెప్పడం.. ఓ చేయి అందించడం.. సరైన సహాయం అందేలా చూడటం.. ఇవన్నీ మనిషిగా మన బాధ్యతలు.ఒక ప్రాణాన్ని కాపాడటం అంటే కేవలం ఒక వ్యక్తిని కాపాడటం కాదు. ఒక కుటుంబాన్ని నిలబెట్టడం. ఒక కుటుంబాన్ని నిలబెట్టడం అంటే.. ఒక చిన్నారి భవిష్యత్తును కాపాడటం.అందుకే ఈరోజు మన చుట్టూ ఉన్న ఒక్కరినైనా అడుగుదాం..

'నువ్వు బాగున్నావా?'

ఆ ప్రశ్నకు సమాధానం వెంటనే రాకపోవచ్చు. కానీ ఆ ప్రశ్నలో ఒక భరోసా ఉంటుంది.'నీ బాధ నాకు కనిపిస్తోంది.. నువ్వు ఒంటరివి కాదు' అనే భరోసా.విషాదం జరిగిన తర్వాత కారణాలు వెతకడం కంటే.. విషాదం జరగకముందే మనిషిని గుర్తించడం ముఖ్యం.ఎందుకంటే కొన్నిసార్లు ఒక కుటుంబాన్ని కాపాడటానికి పెద్ద పరిష్కారం అవసరం లేదు.మనస్ఫూర్తిగా పలికే ఒక్క మాట చాలు..'నేనున్నాను' అనే ఒక్క భరోసా చాలు.సమాజం మరింత సున్నితంగా మారాల్సిన సమయం ఇది.మన చుట్టూ ఉన్న మనుషులను గమనిద్దాం.. వారి మౌనాన్ని విందాం.. అవసరమైనప్పుడు అండగా నిలుద్దాం.ఒక విషాదం వార్తగా మారకముందే..ఒక జీవితానికి చేయూతగా మారుదాం.

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ: గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (ఈఆర్‌ఓలు) తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# నేపాల్ వరదల్లో గల్లంతయిన హైదరాబాద్ వాసులు!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

నేపాల్ లో ఇటీవల సంభవించిన భారీ వరదల కారణంగా పరిస్థితి తీవ్రంగా మారింది, ఈ ఘటన లో అనేక దేశ ప్రజలు పెద్ద సంఖ్యలో గల్లంతయ్యారు. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయా రు. దీనిలో భాగంగానే తాజాగా అందిన సమాచారం మేరకు..నేపాల్ జల విలయంలో తెలంగాణ నుంచి వెళ్లిన 22 మంది ఆచూకీ దొరకడం లేదని ప్రభుత్వ వర్గాలు గుర్తించాయి. అందులో 17 మంది భారత సంతతికి చెందిన అమెరికన్లు కాగా, ఆరుగురు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. వారంతా 26న ఆకస్మిక వరద ఘటనకు ముందు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తర్వాతి నుంచి వారి జాడ తెలియకుండా పోయింది. దీనితో కుటుంబ సభ్యులు సచివాల యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కు ఫోన్లు చేసి వివరాలు అందించారు. నేపాల్‌కు చెందిన క్లాసిక్ వెకేషన్స్ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా భారత సంతతి అమెరికన్లు లక్ష్మీనాథ్ గోపిశెట్టి, సుధీంద్ర యాపలపర్వి, సుధీర్ రంగు, కేశవరావు తాడిపత్రి, వివేక్ శంకర్ శ్రీవాత్సవ, వెంకటరామన్ బాలసుబ్రమణ్యం, వెంకటకృష్ణ రఘు నాథరావు, కీర్తి ఆచార్య ఒక బృందంగా నేపాల్ కు వెళ్లినట్టు సమాచారం ఉంది,వారు 26న ఉదయం 8.30 సమయంలో చివరగా ఫోన్ చేశార ని, నేపాల్-చైనా సరి హద్దుల్లోని రసువా గఢీ ఇమిగ్రేషన్ కార్యాలయం వద్ద ఉన్నామని చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఆచూకీ కోసం భారత ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఇక హైదరాబాద్‌లోని మూసాపేట్ హబీబ్ నగర్‌కు చెందిన అవ్వారి శ్రీధర్, అవ్వారి దీప్తి, అవ్వారి అభినవ్, ఆరుషి గుప్తా, మాదా పూర్‌కు చెందిన




శివానందరెడ్డి సైతం నేపాల్‌లో జాడలేకుం టా పోయినట్టు ప్రభు త్వానికి సమాచారం. అందింది. ఇక మానస సరోవర్ యాత్రకు వెళ్లిన నల్లగొండ జిల్లా మునుగోడు మండ లం గూడాపూర్‌కు చెందిన కందిమల్ల సుహాసినిరెడ్డి (44) నేపాల్‌లో చిక్కుకున్నారు. ఆస్ట్రేలియాలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఇటీ వలే ఓ శుభకార్యం కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె.. ఈనెల 23న తన స్నేహితులతో కలిసి మానస సరోవర్ యాత్రకు వెళ్లారు. మరోవైపు ఈషా ఫౌండేషన్ తరపున వెళ్లిన భారత సంతతి అమెరికన్లు వందనా చంద్, శ్వేత పుట్టా, భారత సంతతి ఆస్ట్రేలియన్ అగస్త్య గోపీకృష్ణ నాయుడు తోపాటు ఎన్నారైలు వినయ్‌కుమార్‌రెడ్డి, వెన్నెలగంటి బాలసుబ్రమణ్యం, మహేంద్ర గుప్తా, గాయత్రి భరత్, నాగజ్యోతి లొల్ల తదితరుల ఆచూకీ ఇప్పటివరకు లభించలేదు.

# ఏరులైన మద్యం..!! నాలుగు నెలల్లో రికార్డ్ స్థాయి అమ్మకాలు..!!!

**నిమిషానికి 1,600 లీటర్ల లిక్కర్**

**నిమిషానికి 5,200 బాటిళ్ల అమ్మకం**

**నాలుగు నెలల్లో రూ.14,668 కోట్ల ఆదాయం**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

తెలంగాణలో మద్యం వినియోగం కొత్త రికార్డులు సృష్టిస్తోంది. పండుగైనా, పబ్బమైనా, సంతోషమైనా, బాధైనా సరే మద్యం సీసా తెచ్చుకోవాల్సిందే అన్నట్లుగా పరిస్థితి మారింది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జులై వరకు 4 నెలల్లో ఏకంగా మందుబాబులు 28.4 కోట్ల లీటర్ల మద్యాన్ని తాగేశారు. ఎక్సైజ్ శాఖ లెక్కల ప్రకారం నిమిషానికి 3600 బాటిళ్ల ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్), 1600 బీర్ బాటిళ్లు అమ్ముడయ్యాయి. లీటర్ల లెక్కన చూస్తే నిమిషానికి 1600 లీటర్ల మద్యం అమ్ముడవుతోంది. వాటి విలువ రూ.14,688 కోట్లు అని అబ్కారీశాఖ వెల్లడించింది. గడిచిన 4 నెలల్లో 3.5 కోట్ల కేసుల (2.21 కోట్ల బీర్ కేసులు, 1.29 కోట్ల ఐఎంఎఫ్ఎల్ కేసులు) విక్రయాలు జరిగాయి. ప్యాకింగ్



సైజులను బట్టి గణిస్తే ఈ నాలుగు నెలల్లో 91.5 కోట్ల బాటిళ్లు.. అంటే 28.4 కోట్ల లీటర్ల మద్యం మందుబాబులు తాగేశారు. నాలుగు నెలల వ్యవధిలోనే రాష్ట్ర ఖజానాకు, లిక్కర్ వ్యాపారానికి కలిపి రూ.14,668 కోట్ల మేర ఆదాయం సమకూరింది...

# చేయూత కొత్త పింఛన్ల దరఖాస్తుకు ఈనెల 31 చివరి తేదీ

**మన దునియా,సిద్దిపేట:ఆగస్టు 29**

సిద్దిపేట: చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 31వ తేదీ చివరి తేదీ అని అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ హైమావతి..**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ వారు జారీ చేసిన చేయూత సామాజిక భద్రత కొత్త పెన్షన్లు మంజూరు-2026 సంబంధించి గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత/చేనేత కార్మికులు, రక్తసంబంధిత దివ్యాంగులు, ఫైలేరియా వ్యాధి ద్వారా బాధపడేవారికి చేయూత అందించడం కోసం కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారిక వెబ్సైట్ లొ దరఖాస్తు స్వీకరణ గడువు చివరి తేదీ ఆగస్టు 31 ముగుస్తుందని తెలిపారు. ఆన్లైన్ లో అప్లై చేసుకున్న దరఖాస్తులను గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీవో కార్యాలయంలో , పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డిఆర్డిఓ రమేష్, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం శ్రావణమాసం



**మన దునియా:**

హనుమకొండ పద్మాక్షి రోడ్ లో గల హనుమద్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రావణమాసం శనివారం రోజున స్వామివారికి పంచామృత అభిషేకం అర్చన ఆకు పూజ ఘనంగా వేద పండితులు ఆరుట్ల రామాచార్యులు నిర్వహించడమైనది మధ్యాహ్నము భజన కార్యక్రమం అనంతరము అన్నప్రసాద వినియోగం నిర్వహించడమైనది ఈరోజు అన్న ప్రసాద దాతలుగా శ్రీమతి . శ్రీ కోరు కంటి తేజస్విని లావిన్ రావు వారి పిల్లలు అనుద్య ఆరాధ్య. (అమెరికా) నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ కార్యదర్శి కను కుంట్ల రవికుమార్ నన్నే బోయిన కొమురయ్య గంద్రతి సుధాకర్. భక్తులు పాల్గొన్నారు



## ఇన్- సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



తెలంగాణలో ఇన్- సర్వీస్ టీచర్స్ కోసం నిర్వహించే టెట్ 2026 పరీక్షల షె డ్యూల్ ను పాఠశాల విద్యాశాఖ శనివారం అధికారికంగా విడుదల చేసింది,ఈ ఉద్యోగ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 8, 9 తేదీ ల్లో షిఫ్టుల్లో టెట్ పరీక్షలను నిర్వహిం చనున్నట్లు అధికారులు ప్రకటించారు. పరీక్షల వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్ 8న ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు గణితం-సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు సంబంధించిన పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. తిరిగి సెప్టెంబర్ 9న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు రెండవ విడత పేపర్-2 పరీక్షలు ఉంటాయి.ఈ పరీక్ష లకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 24,983 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో సెప్టెంబర్ 8న జరిగే పేపర్-1 పరీక్షకు 5,963 మంది హాజరు కానున్నారు. అదే రోజు జరిగే పేపర్-2 పరీక్షకు 15,071 మంది మరియు సెప్టెంబర్ 9న జరిగే పేపర్-2 పరీక్షకు 3,949 మంది హాజరుకాను న్నారు. ఇక, పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 42 కేంద్రాలను సిద్ధం చేశారు. వీటిలో కేవలం పేపర్-1 పరీక్ష కోసమే 23 కేంద్రాలను కేటాయించారు. అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన పూర్తి స్థాయి వివరణాత్మక షెడ్యూల్, అప్‌డేట్ల కోసం పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌ను చూడవచ్చని అధికారులు సూచించారు.

## మంత్రివర్గ విస్తరణకు కౌంట్ డౌన్.. నలుగురికి పదవీ గండం!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

మంత్రివర్గ విస్తరణకు కౌంట్ డౌన్.. నలుగురికి పదవీ గండం! తెలంగాణ : రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో మార్పులు చేర్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. వచ్చే నెల 3 తర్వాత సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ ఢిల్లీ వెళ్లి హైకమాండ్‌తో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో నలుగురు మంత్రులకు పదవి గండం ఏర్పడగా, పలువురి శాఖలు మారనున్నాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించి.. ఆయన స్థానంలో ఒక మంత్రిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను కేబినెట్‌లోకి తీసుకునే ప్రచారం కూడా జరుగుతోంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## చేయూత పెన్షన్ ల దరఖాస్తుకు చివరి తేది ఆగస్టు 31

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



చేయూత పెన్షన్ ల దరఖాస్తుకు చివరి తేది ఆగస్టు 31 తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల కోసం అర్హులైన వారు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు సహా ఏడు రకాల పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## నేడు ఈ జిల్లాల్లో మోస్తరు వర్షాలు!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



నేడు ఈ జిల్లాల్లో మోస్తరు వర్షాలు! బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నేడు తెలంగాణలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు లేదా జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయంది. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద ఉండరాదని అధికారులు హెచ్చరించారు.

## వాట్సాప్, మెయిల్ ద్వారా సమస్యలు తెలిపినా స్పందించాలి: మంత్రి జూపల్లి

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**




వాట్సాప్, మెయిల్ ద్వారా సమస్యలు తెలిపినా స్పందించాలి: మంత్రి జూపల్లి తెలంగాణ : ప్రజలు తమ సమస్యలను వాట్సాప్, మెయిల్ ద్వారా తెలిపినప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు స్పందించి వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. వనపర్తి జిల్లా పాన్ గల్ హైస్కూల్ లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను రెండు మూడు రోజుల్లోనే జారీ చేయాలని స్పష్టం చేశారు.

## నేరుగా రైతుల అకౌంట్లలోకి డబ్బులు: తుమ్మల

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



తెలంగాణ : రైతులకు వ్యవసాయ పనులు సులభతరం చేయడంతో పాటు, సాగు ఖర్చులను తగ్గించేందుకు రాష్ట్రంలో యాంత్రీకరణకు ఊతమిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ట్రాక్టర్లు, యంత్రాలకు ఇచ్చే రాయితీ నిధులను ఈసారి నేరుగా అన్నదాతల అకౌంట్లోనే జమ చేస్తామని పేర్కొన్నారు. కాగా ఈ స్కీమ్ కోసం దాదాపు 5.50 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరాలో ఇబ్బందులు లేవని, యూరియా 2.79ఎల్ టన్నులు, డీఏపీ 22కే టన్నుల స్టాక్ ఉందన్నారు.

## నేడు శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



నేడు శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం నేడు ఉదయం 11 గంటలకు జరగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై వచ్చిన అనైతిక ప్రవర్తన అంశంపై ఎథిక్స్ కమిటీ విచారించనుంది. మార్చి 29న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల పాడి కౌశిక్‌రెడ్డి అనుచితంగా వ్యవహరించారనే అంశాన్ని ఎథిక్స్ కమిటీకి శాసనసభ అప్పగించింది. దీనిపై కమిటీ విచారణ చేసి, చర్యలకు సిఫార్సు చేయనుంది.

## ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం.. దరఖాస్తుకు చివరి తేదీ ఇదే

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



తెలంగాణలోని బీసీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. అదే ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను ఇవ్వనుంది. కుట్టు మిషన్లపై ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ అందిస్తోంది. 18 నుంచి 55 ఏళ్ల వయసున్న మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారు అర్హులు. సెప్టెంబర్ 15వ తేదీలోగా అప్లై చేసుకోవాలి. అర్హులైనవారు TGOBMMS పోర్టల్ https://tgobmms.cgg.gov.in/ దరఖాస్తు చేసుకోవచ్చు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు

**అసెంబ్లీలో అనుచిత పదజాలం, సైగల వీడియోల ప్రదర్శనతో రాజకీయ దుమారం**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**




తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గతంలో అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తనపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఎథిక్స్ కమిటీ అంశంపై స్పందిస్తూ, అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, మందుల సామేల్, షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన తీవ్రమైన పదజాలం, చేసిన అనుచిత సైగలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా అధికార పక్ష సభ్యుల వ్యవహారశైలిపై కూడా ఎథిక్స్ కమిటీ విచారణ జరపాలా? అంటూ వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఒకవైపు పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తనపై ఎథిక్స్ కమిటీ చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు అదే సభలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేల గత వ్యాఖ్యలు, ప్రవర్తనపై ఆరోపణలు రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ముఖ్యంగా వీర్లపల్లి శంకర్ పేరు ఎథిక్స్ కమిటీ అంశంలో ప్రస్తావనకు రావడం షాద్‌నగర్ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కౌశిక్‌రెడ్డికి నోటీసుల జారీతో మొదలైన వ్యవహారం ఇప్పుడు అధికార, ప్రతిపక్ష సభ్యుల సభా ప్రవర్తనపై పరస్పర ఆరోపణలకు దారితీస్తోంది..

# చేయూత'కు 3.70 లక్షలకుపైగా దరఖాస్తులు

**మరో మూడు రోజులే గడువు**

**వితంతు పింఛన్లకే ఎక్కువ అర్జీలు**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**




హైదరాబాద్, ఆగస్టు 29: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'చేయూత' పథకం ద్వారా కొత్త పింఛన్ల మంజూరు కోసం రాష్ట్రవ్యాప్తంగా 3.70 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఇక మూడు రోజులే గడువు ఉండటంతో చివరి రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. చేయూత కొత్త దరఖాస్తుల డేటా ఎంట్రీ నివేదిక ప్రకారం... ఈనెల 28 నాటికి మొత్తం 3,70,173 దరఖాస్తులు అందాయి. వీటిలో వితంతు పింఛన్ కోసం అత్యధికంగా 2,34,693, దివ్యాంగుల విభాగంలో 93,151, ఒంటరి మహిళలవి 14,216, చేనేత కార్మికులవి 7,872, టాడీ ట్యాపర్లవి 20,241 దరఖాస్తులు ఉన్నాయి. జిల్లాల వారీగా పరిశీలిస్తే హైదరాబాద్‌లో అత్యధికంగా 22,268, నల్గొండలో 21,755, మేడ్చల్-మల్కాజిగిరిలో 19,873, కామారెడ్డిలో 19,552, రంగారెడ్డిలో 19,437 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అధిక సంఖ్యలో అర్జీలు పెట్టుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 31 తుది గడువు. ఇది ముగిసేసరికి మొత్తం దరఖాస్తుల సంఖ్య 4.50 లక్షలు దాటిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# గాంధీలో ఆపరేషన్లు బంద్!

**అనస్థీషియా ఔషధాలు లేకపోవడమే కారణం**

**నలుగురు రోగులను తిప్పిపంపిన వైద్యులు**

**సర్కార్ దవాఖానల్లో మందులూ లేని పరిస్థితి**

**తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ మెడికల్ షాపుల్లో గోళీలు కొనాల్సి వస్తున్నదని రోగుల ఆవేదన**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

సుల్తాన్‌బజార్, ఆగస్టు 28 : కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, వైద్యారోగ్యశాఖ నిర్లక్ష్యంతో గాంధీ దవాఖానలో ఆపరేషన్లు నిర్వహించలేని దుస్థితి నెలకొన్నది. దీనికి ప్రధాన కారణం అనస్థీషియా మందులు లేకపోవడమేనని తెలిసింది. దవాఖానలోని ఆర్థోపెడిక్ విభాగంలో చికిత్స పొందుతున్న నలుగురు రోగులకు శుక్రవారం శస్త్రచికిత్సలు చేయాలని వైద్యులు నిర్ణయించారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేసి వారిని ఆపరేషన్ థియేటర్ వరకూ తీసుకెళ్లారు.అయితే, థియేటర్‌లో అనస్థీషియా మందులు లేకపోవడంతో రోగులు, వారి సహాయకులను తిరిగి వెనక్కి పంపించి శస్త్రచికిత్సలు వాయిదా పడినట్టు వైద్యులు చెప్పారని రోగుల సహాయకులు తెలిపారు. చికిత్సలు జరుగకపోవడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదిలా ఉండగా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో దవాఖాన పాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డీఎంఈగా ఉద్యోగోన్నతి పొందడంతో ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉన్నది. పూర్తిస్థాయి సూపరింటెండెంట్ లేకపోవడం, ఉన్న ఇన్‌చార్జ్, ఇతర అధికారుల మధ్య సమన్వయ లోపంతో దవాఖానలో సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నట్టు రోగులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో మందుల కొరత ఏర్పడిందని రోగులు విమర్శిస్తున్నారు. సంబంధిత మంత్రిత్వశాఖ నిర్లిప్తతతో ప్రభుత్వ దవాఖానల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శస్త్రచికిత్సల సమయంలో ఇచ్చే మందులు, సర్జికల్ వస్తువులు, అవసరమైన ఇంజెక్షన్లతోపాటు శస్త్ర చికిత్సల సమయంలో రోగులకు ఇచ్చే అనస్థీషియా మందుల కొరత కారణంగా శస్త్రచికిత్సలు వాయిదా వేస్తున్నట్టు పేర్కొంటున్నారు. అవసరమైన మందులు లభించకపోవడంతో ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు.

**శస్త్ర చికిత్సలు నిర్వహించాం**

గాంధీ దవాఖానలో శస్త్రచికిత్సలకు ఎలాంటి ఆటంకాలు కలుగలేదు. శుక్రవారం యథావిధిగా అన్నిరకాల అత్యవసర శస్త్రచికిత్సలు నిర్వహించాం. రాఖీ పండుగ, వరుస సెలవుల కారణంగా కొంత మ్యాన్‌పవర్ కొరత ఏర్పడింది. దీంతో అత్యవసరం కాని కొన్ని సర్జరీలను వాయిదా వేసి ఉండవచ్చు. అనస్థీషియాకు సంబంధించిన మందుల కొరత లేదు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
ఆగస్టు । ఆదివారం । 30 । 2026



# రేపు భూపాలపల్లి జిల్లాలో సకల కళాకారుల ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు!**

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:ఆగస్టు 29**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని సకల కళాకారు ల జేఏసీ ఆధ్వర్యం లో ఆదివారం జిల్లా కేంద్రంలో సకల కళాకారుల ఉత్సవా లు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకాను న్నట్లు జేఏసీ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు తెలిపారు. భూపాలపల్లిజిల్లా కేంద్రంలోని కృష్ణ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడా రు.. జిల్లాలోని కళాకారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళాకారుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా, సాంస్కృతిక శాఖకు ప్రాధాన్యత ఇస్తూ కళాకారులకు గుర్తింపు కల్పిస్తున్నందుకు జేఏసీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేలా ఈ ఉత్సవాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు . కళాకారుల సంక్షే మానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరా రు. ఈ సమావేశంలో ఐదవ వార్డు కౌన్సిలర్ పూర్ణచందర్, నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ జిల్లా చైర్మన్ మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై అసెంబ్లీలో చర్చకు రాని కెసిఆర్

- లక్షల కోట్లు రూపాయలు దోచుకున్న కెసిఆర్ కుటుంబం
- రాష్ట్రంను ప్రజలను మోసం చేసిన బిఆరెస్
- సిద్ధిపేట అభివృద్ధిపై చర్చకు మంత్రి ఎందుకు వస్తాడు
- బిఆరెస్ నాయకులతో చర్చకు మేము ఎప్పుడైనా సిద్ధమే
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనకు చర్చకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడం దారుణం
- ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన మళ్లీ త్వరలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చర్చకు వస్తామ్
- దమ్ముంటే చర్చకు బిఆరెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి
- సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- తెలంగాణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ఉరుకునే ప్రసక్తి లేదు
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్



**మన దునియా,సిద్ధిపేట:ఆగస్టు:29**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షలు కోట్లు దోచుకున్న కెసిఆర్ గత 3 సంవత్సరాల నుండి కాళేశ్వరం అవినితిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కెసిఆర్ మొహం చాటేస్తున్నారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో 3 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై బిఆరెస్ నాయకులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్చకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రజలు నమ్మి కెసిఆర్ కు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే లక్షల కోట్లు రూపాయలు ప్రజాధనం వృధా చేశారు అని అన్నారు. లక్షల కోట్లు రూపాయలు దోచుకున్న కెసిఆర్ కుటుంబం రాష్ట్రంను ప్రజలను మోసం చేశారు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చకు రాని కెసిఆర్ సిద్ధిపేట అభివృద్ధిపై మంత్రి వివేక్ ఎందుకు వస్తారు అని ప్రశ్నించారు. కెసిఆర్ కు కమీషన్ ల మీద ఉన్న ధ్యాస తెలంగాణ ప్రజల సంక్షేమం మీద సోయి లేకుండా పోయింది అని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బిఆరెస్ నాయకులు విమర్శిస్తే తగిన బుద్ధి చెపుతాం అని అన్నారు. 10 సంవత్సరాలలో కెసిఆర్ చేసిన లక్షల కోట్లు రూపాయల అప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెల్లిస్తున్నారు అని అన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై బిఆరెస్ నాయకులతో చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడైనా సిద్దమే అని అన్నారు. పోలీసుల చేత ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన మళ్లీ త్వరలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చర్చకు వస్తామ్ అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు బిఆరెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి అని సవాల్ విసిరారు. సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా తెలంగాణ అభివృద్ధికి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారు అని అన్నారు. బిఆరెస్ నాయకులు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ఉరుకునే ప్రసక్తి లేదు అని అన్నారు. బిఆరెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని డ్రామాలు ఆడినా మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రైసోద్దీన్ సిద్ధిపేట అసెంబ్లీ యువజన అధ్యక్షులు వహాబ్ సిద్ధిపేట యువజన పట్టణ అధ్యక్షులు గాయాజుద్దీన్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ డానియల్ తదితరులు పాల్గొన్నారు

# వచ్చేనెలలోనే తెలంగాణ వర్షాకాల సమావేశాలు!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సమావే శాలకు సంబంధించి అధికారికంగా ము హూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యుల తో పాటు.. శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అధికారికంగా తెలియజేశారు.తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వ హిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షా లకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరా రు. అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమా లు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాల తోపాటు... రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమ య్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.



## బీచుపల్లి వద్ద ఎన్ హెచ్-44పై రోడ్డు ప్రమాదం

**డీసీఎం ఢీకొని డ్రైవర్‌కు స్వల్ప గాయాలు.. తప్పిన పెను ప్రమాదం..**

**మన దునియా,గద్వాల:ఆగస్టు 29**



గద్వాల: జాతీయ రహదారి ఎన్ హెచ్-44పై బీచుపల్లి సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బీచుపల్లి వద్ద టర్నింగ్ తీసుకుంటున్న సమయంలో కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదంలో వాహనం కొంతమేర దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## నేటి నుంచి టెన్త్ సర్టిఫికెట్ల పంపిణీ

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



తెలంగాణ : టెన్త్ పబ్లిక్ పరీక్షలు(2026, మార్చిలో), అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ (2026 జూన్) పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారాన్ని అందించింది. గురువారం విద్యార్థుల ఒరిజినల్ మార్కుల మెమోలను ప్రభుత్వం అన్ని స్కూళ్లకు పంపనుంది. నేటి నుంచి విద్యార్థులు ఈ మెమోలు తీసుకోవచ్చని విద్యాశాఖ వెల్లడించింది. ఇంటర్, పాలిటెక్నిక్ వంటి ఇతర ఉన్నత విద్యా కోర్సుల ప్రవేశ సమయంలో ఒరిజినల్ సరిఫికేట్లు ఇవ్వాల్సి ఉన్నందున విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి హెడ్ మాస్టర్ నుంచి ఈ సర్టిఫికెట్లను పొందవచ్చు.

## కొత్త గ్యాస్ కనెక్షన్లకు నిరీక్షణ తప్పదా!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 29**



దేశవ్యాప్తంగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్ల జారీలో జాప్యం కొనసాగుతోంది. మార్చి నుంచి న్యూఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో కొత్త డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, ప్రస్తుతం ఉన్న వినియోగదారులకు రీఫిల్స్ అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది. సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాత కొత్త కనెక్షన్లు యథావిధిగా జారీ చేస్తామని పేర్కొంది. ఫెడరేషన్ ఆఫ్ ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి పవన్ సోని మాట్లాడుతూ, గ్యాస్ సరఫరా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే కొత్త కనెక్షన్లు జారీ చేస్తామని తెలిపారు.బి

# నీట్ పీజీ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలోని నీట్ పీజీ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. నిజామాబాద్ జిల్లా

**పరీక్ష కేంద్రాల తనిఖీ..**

అర్సపల్లిలోని ఏవీ ఎంటర్ ప్రైజెస్, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్?లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేశ మిషరా సందర్శించి పరిశీలించారు. సరిపడా కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు..నీట్(పీజీ) పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు నీట్ (పీజీ) పరీక్ష కొనసాగుతుందన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీఈవో అశోక్, డీఐఈవో రవికుమార్, డీఎంహెచ్?వో రాజశ్రీ, ఏసీపీ ప్రకాశ్, తహశీల్దార్లు వినయ్ కుమార్, హరికిషోర్, కలెక్టరేట్ ఏవో బాలరాజు ఉన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## గూడూరు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

**మన దునియా,మహబూబాబాద్ గూడూరు:ఆగస్టు 29**




మహబూబాబాద్: గూడూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తిరుపతి రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, వివిధ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. గూడూరు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## దయనీయ స్థితిలో తెలంగాణ ఉద్యమకారుడు.. ప్రభుత్వం ఆదుకోవాలి: ఆదే ప్రవీణ్



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి.:**

పోచమ్మ గల్లీలోని ముదిరాజ్ వీధిలో ఈర్ల శేఖర్ నివాసాన్ని ఆదే ప్రవీణ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు బృందం సందర్శించింది. కోనేరు సాయికుమార్, కరిపే రాజు, తుమ్మ నాగభూషణం, పాశుగంటి మహేష్, స్వర్గం రమేష్ తదితరులతో ఆదే ప్రవీణ్ కుమార్ కల్సి దాదాపు సంవత్సర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమకారులు ఈర్ల శేఖర్ను పరామర్శించారు. ఈ సందర్భంగా మన నీళ్లు, మన ఉద్యోగాలు, మన నిధులు స్వరాష్ట్రమే నా జన్మ హక్కు అంటూ జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఈర్ల శేఖర్ నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమై ఉన్నాడు. ఆయన ఆర్థిక పరిస్థితిని గమనించి ఈ సందర్భంగా మన నీళ్లు, మన ఉద్యోగాలు, మన నిధులు స్వరాష్ట్రమే నా జన్మ హక్కు అంటూ జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఈర్ల శేఖర్ నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమై ఉన్నాడు. ఆయన ఆర్థిక పరిస్థితిని గమనించి రెండు నెలలకు సరిపడా బియ్యము, పప్పులు, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎందరో మందిలో ఈర్ల శేఖర్ మొదటి స్థానంలో ఉన్నారని, ఈరోజు ఆయన ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తొమ్మిదిన్న గ యేండ్లకు పైగా అధికారంలో వున్నా టీఆర్ఎస్ కొత్త బీఆర్ఎస్ పార్టీతో ఏర్పడిన ప్రభుత్వం నిజామాబాద్ అర్బన్లో పేద ప్రజలకూ ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇక్కడ ఇవ్వలేదని, ఒక్క ఉద్యమకారుడికికూడా న్యాయం జరగకపోవడం వల్ల తాను ఇప్పుడు ఇరుకు రూములో జీవనం గడుపుతున్నారని విమర్శించారు. ఆయనకు ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, బస్సు ఫ్రీ లాంటి సౌకర్యాలు కల్పించాలని, వారి చికిత్స కోసం పెద్ద ఆస్పత్రులలో సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని, మేనిపెస్టో లో పెట్టినట్టు ప్రతీ ఉద్యమకారుడికి 250 గజాల స్థలం ఇవ్వాలనీ ఈ సందర్భంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఉద్యమకారులు ప్రస్తుతం చాలా ఘోరమైనటువంటి పరిస్థితులలో ఉన్నారని, ఈ దయనీయ స్థితి నుంచి ఉద్యమకారులను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని విన్నవించారు. ఉద్యమంలో పోలీసుల లాఠీ దెబ్బలను, వా కాన్వాయ్ లను ధైర్యంగా ఎదుర్కొని నటువంటి ఈర్ల శేఖర్ లాంటి వారిని కాన్వాయి ధైర్యంగా ఎదుర్కొని నిలిచినటువంటి ఈర్ల శేఖర్ లాంటి వారిని ఆదుకొని ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని అన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోయి రైతులను తిప్పలు పెడుతుంది!





- చిన్నకోడూర్ మండలంలో 25 వేల ఎకరాలు రైతులు సాగు చేసి ఉన్న కరువు దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం సాగు జలాలు అందించడంలో చర్యలేవి?
- మిడ్ మానేర్ లో ప్రస్తుతం 21 టి.యం.సి ల నీరు నిల్వ ఉన్న రైతులకు సాగు నీరు ఇవ్వకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నారు రేవంత్ రెడ్డి!
- రైతులకు కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తే రేవంత్ రెడ్డి సర్కార్ 10 గంటలు కూడ ఇవ్వడం లేదు ఎందుకు?
- ఇందిరమ్మ ఇండ్లకు చివరి బిల్లు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు చేస్తున్నారు రేవంత్ రెడ్డి?
- అర్థ సంవత్సరం గడిచిపోతున్న నేటికి విద్యార్థులకు యూనిఫాం అందించని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మీది రేవంత్ రెడ్డి!

**మన దునియా,సిద్దిపేట:ఆగస్టు 29**

సిద్దిపేట నుండి ఇల్లంతకుంట వరకు రోడ్డు నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వంలో మా నాయకులు హరీష్ రావు గారు నిధులు మంజూరు చేయించి పనులు చేస్తుంటే అర్థాంతరంగా పనులు నిలిపేసి నిధులు మీ నియోజకవర్గలకు మళ్లించలేదా రేవంత్ రెడ్డి? 20-20 ఎరువుల ధరలు భారీగా పెరిగి రైతుపైన భారం పడుతుంటే అమెరికాకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని మాట్లాడడం నీకు తగునా రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన మీద ఉన్న ధ్యాస ప్రజా పాలనపై లేకపోయే కదా రేవంత్ రెడ్డి? బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్, హరీష్ రావు గార్ల పైన బురద చల్లడం తప్పితే ప్రభుత్వంలో ఉండి మీరు చేసింది శూన్యమే కదా రేవంత్ రెడ్డి? విమర్శలు పక్కన పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్...శనివారం నాడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ గారు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బొడిగే సదానందం, నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి లతో కలసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చెసారు. ఇట్టి కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు బొడిగే సదానందం, నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, జే. శ్రీనివాస్, పుచ్చకాయల సురేందర్ రెడ్డి, మోసర్ల మధుసూదన్ రెడ్డి, జయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ లు యాట యాదగిరి, నాగార్జున రెడ్డి, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, వంకాయల చెరుకు సంతోష్,ముక్కెర పర్షరాములు, మాకు మహేష్, రాజశేఖర్ రెడ్డి, శ్రావణ్, కామ శ్రీనివాస్, రాజి రెడ్డి, బాలయ్య, ఏలేటి రవీందర్ రెడ్డి, నక్కల ఐలయ్య, బిక్షపతి, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ మీటింగ్ బల్దియా సమావేశం





**రసాభాస.. మూడు పార్టీల కౌన్సిలర్ల నిరసనలు**

**నిరసనతో దద్దరిల్లిన సభ**

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్? కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. మూడు పార్టీల కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. కామారెడ్డి బల్దియా కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. మూడు పార్టీల కౌన్సిలర్లు సంయమనం కోల్పోయారు. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ సమావేశాన్ని రణరంగంలా మార్చారు.

**కామారెడ్డి మున్సిపాలిటీ 9 అంశాలతో..**

కామారెడ్డి మున్సిపల్ సమావేశాన్ని ముఖ్యమైన 9 అంశాలతో శనివారం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాకముందే బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పోడియం వద్ద అధికారులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని పలు వార్డుల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కౌన్సిలర్ హఫీజ్ ప్రశ్నిస్తుండగా కాంగ్రెస్ కౌన్సిలర్ అంజాద్ కలుగజేసుకుని ప్రతిసారి బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమ వార్డు కాకుండా అన్ని వార్డులపై మాట్లాడటం సరికాదన్నారు. ప్రతిసారి సమావేశం వాయిదా పడుతుందనడంతో బీజేపీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగగా కాంగ్రెస్ కౌన్సిలర్లు కుర్చీలు కింద పడేశారు. దాంతో సమావేశం గందరగోళంగా మారింది. కామారెడ్డి లో వరదలు వచ్చి ఏడాదైనా ఒక్కరూపాయి ఇవ్వని సీఎం డౌన్?డౌన్ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా బీజేపీ ఎమ్మెల్యే ఒక్క పనికి అయినా కొబ్బరికాయ కొట్టి పనులు చేపట్టారా అని కాంగ్రెస్? కౌన్సిలర్లు ప్రశ్నించారు. కమిషనర్ వచ్చి సముదాయించే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. మరోవైపు పట్టణంలో అక్రమ కట్టడాలపై బీఆర్ఎస్ నేతలు పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అక్రమ కట్టడాలకు నోటీసులిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎజెండాలో ఉన్న అంశాలపై చర్చ మొదలు కాకుండానే వాగ్వాదం, గొడవలు, తోపులాటలు, నిరసనలు కొనసాగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. అడిషనల్ కలెక్టర్ ఎన్.వై గిరి కౌన్సిల్ హాలుకు చేరుకుని సమావేశాన్ని కొనసాగించారు.

## పూర్వ విద్యార్థుల 'చేయూత'!

**పదో తరగతి టాపర్లకు నగదు పురస్కారాలు**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట**

ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి టాపర్లకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రథమ స్థానానికి రూ.5 వేలు.. ద్వితీయ స్థానానికి రూ.3 వేలు తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.2 వేల నగదు బహుమతి 2015 నుంచి ఏటా ప్రతిభావంతులకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రథమ స్థానంలో నిలిచిన డొంకటి సాక్షిత, ద్వితీయ స్థానంలో నిలిచిన దొడ్డే రణవర్ధన్, తృతీయ స్థానంలో నిలిచిన మైస అక్షిత్‌లకు నగదు బహుమతులు అందించారు. పూర్వ విద్యార్థులు పింగళి వెంకటరెడ్డి, మార్క విజయ్ ప్రకాష్, డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, అయిత శ్రీనివాస్, అమృత సురేష్‌లు 2015 నుంచి ఏటా ఈ పురస్కారాలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా అయిత శ్రీనివాస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇవ్వగా, డాక్టర్ లింగారెడ్డి విద్యా అవసరాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రకుమార్, కృష్ణమూర్తి, సృజన, రాజశ్రీ, దుర్గాప్రసాద్, కౌన్సిలర్ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# వాజేడు లో ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ ను ఏ ఎం ఓ శ్యామ్ సుందర్ రెడ్డి సందర్శించారు









**లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ఖచ్చితమైన విధానంతో ఇంప్లిమెంట్ చేయాలని సూచించారు**

**మన దునియా, వాజేడు, ఆగస్టు 29**

ములుగు జిల్లా వాజేడు మండలంలో 29/ 08/ 2026 న జడ్పీహెచ్ఎస్ వాజీడు నాగారంలో జరిగిన, వాజేడు ఏటూరు నాగారం కన్నాయిగూడెం వెంకటాపురం మంగపేట మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది జడ్పీహెచ్ఎస్ వాజేడు నాగారం ప్రధాన ఉపాధ్యాయులు సోయం ఆనందరావు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కాంప్లెక్స్ మీటింగ్ కు ఏ ఎం ఓ శ్యాంసుందర్ రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులందరూ ఎల్ఐపి ఖచ్చితమైన విధానంతో ఇంప్లిమెంట్ చేయాలనిపిజిఐ ఇండికేటర్లను ప్రతి ఉపాధ్యాయులు తెలుసుకొని దాని సులభతరంతో విద్యార్థులందరికీ బోధించే విధంగా సిద్ధం చేసుకోవాలని మరియు హోలీ స్టిక్ ఓ గ్రేస్ కార్డులను ఏ విధంగా నింపాలో ఉపాధ్యాయులు అందరూ తెలుసుకోవాలని 2027 -28 విద్యా సంవత్సరం లో జరిగే న్యాయం ఎగ్జామ్లో కూడా తెలంగాణ మరియు ములుగు జిల్లాలను కూడా మంచి స్థానంలో నిలబెట్టే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు పైన ఉందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు మండల ఎంఈఓ పాల్గొని ఉపాధ్యాయులు అందరూ తమ శక్తికి మించి పనిచేయాలని ఇది మన బాధ్యత అని ప్రతి పిల్లవాడి యొక్క సామర్థ్యాలను వెలికి తీసి అభ్యాసన సామర్థ్యం సాధించేవరకు ప్రయత్నాలు చేయాలని చెప్పడం జరిగింది ఈ కాంప్లెక్స్ మీటింగ్లో ఆర్పీలుగా సునావత్ శ్రీకాంత్ మరియు ఎం నాగేశ్వరరావు ఇద్దరు కూడా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉన్న ఇండికేటర్లను మరియు హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను మరియు ప్రతి ఒక్కరు కూడా సీటింగ్ డైరీ లెసన్ ప్లాన్స్ ఇయర్ ప్లాన్స్ ను తప్పనిసరిగా రాయాలని చెప్పడం జరిగింది ఈ కాంప్లెక్స్ మీటింగ్ ఏ ఎం ఓ శ్యాంసుందర్ రెడ్డి ఎంఈఓ వెంకటేశ్వర్లు జడ్పీహెచ్ఎస్ రాజు నగరం హెచ్ఎం సోయం ఆనందరావు ఆర్పి లు సునావత్ శ్రీకాంత్ మరియు ఎమ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు

# పాలు,పెరుగు ధరలను పెంచి ప్రజలను దోచుకుంటున్న కరీంనగర్ డైరీ

**పెంచిన పాలు, పెరుగు దరలను వెంటనే తగ్గించాలి**
**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**మన దునియా,కరీంనగర్:ఆగస్టు 29**

ఇష్టారాజ్యంగా కరీంనగర్ డైరీ ప్రజల బలహీనతను అదును చేసుకుని ఆరు నెలలకు ఒకసారి పాల ధరలను పెంచుతూ ప్రజల నుండి డబ్బులు పిండుతూ వసూలు చేస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లాలోనే కాకుండా తెలంగాణ ఇతర రాష్ట్రాల్లో కూడా కరీంనగర్ డైరీ పాలు విస్తరించబడ్డాయని దీనిని అదును చేసుకొని కరీంనగర్ పాల డైరీ యజమాన్యం ఇష్టం వచ్చినప్పుడు ఇష్టం వచ్చిన ధరలు పెంచుతూ ప్రజలను ఆర్థిక భారం పడేస్తూ అధిక దోపిడీకి పాల్పడుతుందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డైరీలో పనిచేసే కార్మికులకు మాత్రం కనీస వేతనాలు చెల్లించడం లేదని, పాడి రైతుల పాలధరని కూడా పెంచడం లేదని పాలు,పెరుగు ధరలు మాత్రం పెంచుతున్నారని ఇంత దోపిడీ జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు,ఐదు నెలలకు ఒకసారి రెండు, మూడు రూపాయలు పెంచుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. డైరీ పాలు ఆరోగ్యానికి హానికరమని వైద్యులు చెబుతున్నారని ఎక్కువ మోతాదులో కెమికల్స్ కలుపడం వల్ల ప్రజారోగ్యాలు దెబ్బతింటున్నాయని దీనిని పట్టించుకోవడంలో ఏ అధికారి శ్రద్ధ కనబరచడం లేదని ఆక్రోషం వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని పైడిపల్లి రాజు కోరారు.



# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుడు అరెస్ట్





**మన దునియా,భూపాలపల్లి జిల్లా:ఆగస్టు 29**

భూపాలపల్లి జిల్లా అడవిముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు మరియు అడవిముత్తారం పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేశారు. ఒడిశా నుంచి మేడారం మీదుగా కాటారం వైపు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న దానం శశికృష్ణ (కాటారం గ్రామం)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 1 కిలో 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.70,000/-గా అంచనా వేశారు. నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

ప్రజలకు విజ్ఞప్తి:

గంజాయి సేవించడం, విక్రయించడం లేదా అక్రమంగా రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# కామారెడ్డిలో అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ సవాల్

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



జిల్లాలో కామారెడ్డి తమ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ మూడేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నాయకులు సవాల్ చేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.

**కామారెడ్డి వరద వచ్చి ఏడాదైనా..**

ఏడాదిగా వరద ప్రభావిత ప్రాంతానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని వారికి పిండ ప్రదానం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఇలా అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందేమోనని అలా చేశామని, దానిపై కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని విమర్శించారు. పట్టణంలో డివైడర్లు శాస్త్రీయ పద్ధతిలో నిర్మించలేదని చెప్పడం సిగ్గుచేటని, జాతీయ రహదారిపై డివైడర్లు ఎలా ఉంటాయో అదే విధంగా నిర్మాణం జరిగిందని తెలిపారు. ఏడాది నుంచి డివైడర్ల మధ్య లైట్లు వెలగడం లేదని, ఆ దారి వెంట వెళ్తుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జీవధాన్ నుంచి చెరువు వద్దకు వెళ్లే రహదారి కేవలం 5 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే పూర్తవుతుందని, అది కూడా చేయలేదని, దీనికి కూడా శాస్త్రీయ పద్ధతి కావాలా అని ఎద్దేవా చేశారు.మూడేళ్లలో కోట్లాది రూపాయల పనులు చేశామని చెబుతున్నారని, రూ.5 కోట్ల పనులు కూడా చేయలేదని విమర్శించారు. నాటి సీఎం కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేసేవారని, ప్రస్తుత సీఎం కామారెడ్డికి వచ్చి రూపాయి ఇవ్వకుండా వెళ్లడం శోచనీయమన్నారు. కేసీఆర్ హయాంలో వచ్చిన రూ.23 కోట్ల టుఫిడ్కో ఫండ్స్ జీవో మార్చి పనులు చేస్తున్నారని, రూ.8 కోట్లతో స్టేడియం పనులకు కేటీఆర్ శిలాఫలకం వేస్తే దానినే కొత్త జీవో తెచ్చి ఇండోర్ స్టేడియం పనులు చేస్తున్నారని విమర్శించారు.

కామారెడ్డి రూపాయల పనిచేయలేదు

గత ఐదేళ్ల తమ పాలనలో రూ.150 కోట్ల పనులు జరిగాయని, మూడేళ్లలో రూ.3 పనులు కూడా చేయలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్ల పనుల్లో రూ.16 కోట్ల పనులు తిరిగి వెళ్లిపోయాయని, దేవీవిహార్ నుంచి ఎస్పీఆర్ పాఠశాల వరకు రూ.3.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు పనులు చేస్తే మాజీ ఎమ్మెల్యేకు ఎక్కడ పేరు వస్తుందోనని క్యాన్సిల్ చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు నిధులు తెచ్చి, పనులు చేసి తమ విషయంలో మాట్లాడితే బాగుంటుందన్నారు. వరద సమయంలో బాధిత ప్రజల ప్రతి ఇంటికి వెళ్లామని, ఆర్థిక సహాయం అందించామని, ప్రజలకు వెన్నుదన్నుగా ఉన్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఎక్కడా కనిపించడం లేదని, వరద సమయంలో బాధిత ప్రజల పట్ల అమానుషంగా మాట్లాడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసర్ల స్వామి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కుంబాల రవియాదవ్, కౌన్సిలర్లు కౌన్సిలర్లు హఫీజ్, ప్రభాకర్ యాదవ్, లోలం శ్రీనివాస్, మామిండ్ల లక్ష్మణ్, మన్సూర్, భాను పాల్గొన్నారు.

# కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు సఖి సురక్షిత కోసం అవగాహన సదస్సు నిర్వహించారు

**మన దునియా ,వాజేడు ,ఆగస్టు 29**





వాజేడు మండల కేంద్రంలో అయ్యవారిపేట గ్రామం స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలందరికీ కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లుర్దు రాజు ఆదేశాల మేరకు సఖీ సురక్షిత పై సదస్సు ఏర్పాటు చేశారు దీనికి ముఖ్యఅతిథిగా ఐ సి డి ఎస్ సి డబ్ల్యూ ప్రేమలత మాట్లాడుతూ మన జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక చోట బాలికలు స్త్రీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల హింసల నుండి రక్షణ కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన కేంద్రమే సఖి సెంటర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా బాలికల కొరకు రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ సీటింగ్ డివిజన్ లాంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసి బాలికలు మహిళలు రక్షణకు భరోసా కలిగిస్తున్న ది గత 20 సంవత్సరాలుగా స్త్రీలు బాలికల హక్కుల కోసం పనిచేస్తున్న సఖి సురక్షిత కేంద్రాలు ప్రస్తుత సమాజంలో స్త్రీలు బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపులు గృహించల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడానికి సఖి సెంటర్ కృషి చేస్తుంది గృహహింస పనిచేసే చోట లైంగిక వేధింపులు స్త్రీలు పిల్లల అక్రమ రవాణా విద్యా సంస్థలలో లైంగిక వేది ంపు నిత్యాచారాలు వ్యాసిడి దాడులు మొదలగు హింసల నుండి రక్షణ కల్పించడం వారికి అవసరమైన సహాయ సహకారాలను ఒకే చోట నుండి అందించటం సకీ సెంటర్ ప్రత్యేకత హఠాత్తుగా పట్టుబట్టలతో ఇళ్ల నుండి బయటకు వచ్చిన బాధ్యత స్త్రీల కోసం ఐదు రోజుల వరకు తాత్కాలిక వసతి వారికి అవసరమైన వైద్య సేవ వారి తరఫున కేసులు నమోదు నష్టపరిహారం చేయించడం లాంటి సదుపాయాలను బాధిత స్త్రీలకు అమ్మించి వారు ఎదుర్కొంటున్నారు అంశాల నుండి రక్షణ కల్పించడం ప్రధాన ఉద్దేశం సేవలు అన్నింటిని దించడానికి సఖి సెంటర్లు పుట్టిస్తాయి నైపుణ్యం కలిగిన సిబ్బంది 24 గంటలు ఏడు రోజులు అందుబాటులో ఉంటాడు ఒకసారి బాధిత శ్రీ సఖి సెంటర్ కు వస్తే సఖీ సెంట్రల్ అన్ని వేళలో ఆమెకు తోడుగా ఉంటుంది మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం అయ్యవారిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం బేనిని ధర్మవరం సర్పంచ్ సుమతి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యదర్శి సల్లూరి సతీష్ ఆధ్వర్యంలో అయ్యవారిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ నేర్చుకున్న రెండవ బ్యాచ్ 24 మందికి ప్రతి ఒక్కరికి కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ పంపించడం జరిగింది ఈ కార్యక్రమానికి సఖి సురక్షిత ప్రాజెక్టు నుండి కల్పన కూడా స్వరూప రమాదేవి భాస్కర్ ఉష ఇందిర పద్మ సుజల ప్రసాద్ దీపిక స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రెడ్ సెల్యూట్ అమరజీవి కామ్రేడ్ గ్యానం సారయ్య

**మన దునియా, వాజేడు, ఆగస్టు 29**




ములుగు జిల్లా వెంకటాపురం మండలం సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ నాయకులు గ్యానం సారయ్య ఐదవ వర్ధంతి సభ 30/ 0 8 /2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు వెంకటాపురంలోని సారయ్య ఇంటి వద్ద జరుగును నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మహా నాయకుడు మరణించిన జీవించి ఉండే అమరజీవి ధ్రువతార మనందరికీ మార్గదర్శి దర్శకుడు మన అందరి మధ్య జీవిస్తూనే ఉంటారు మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసిన మచ్చలేని మహా నాయకుడు గ్యనం సారయ్య వెంకటాపురం మండలంలో సి పి ఎం పార్టీకి పెద్దదిక్కుగా పని చేసిన సారయ్య

## థియేటర్‌లో మద్యం సేవించి మహిళపై దాడి.. భయాందోళనలో ఫ్యామిలీ ఆడియన్స్!

**మన దునియా,భద్రాచలం:ఆగస్టు 29**



భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది.'ఇరుముడి' సినిమా చూస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు మద్యం సేవించి వచ్చి ఓ మహిళపై దాడికి పాల్పడినట్లు అక్కడ ఉన్న ఫ్యామిలీ ఆడియన్స్ ఆరోపిస్తున్నారు. ప్రశాంతంగా సినిమా చూడాలని కుటుంబ సభ్యులతో, చిన్నపిల్లలతో థియేటర్‌కు వచ్చిన తమకు ఇలాంటి ఘటనలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సినిమా థియేటర్‌లో కూడా ప్రశాంతంగా సినిమా చూసే పరిస్థితి లేకపోతే ఇక కుటుంబాలతో బయటకు రావడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఫ్యామిలీ ఆడియన్స్ వాపోతున్నారు.ఈ ఘటనతో థియేటర్‌కు వచ్చిన మహిళలు, చిన్నపిల్లలు సైతం భయాందోళనకు గురైనట్లు తెలుస్తోంది.ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై థియేటర్ యాజమాన్యం, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఫ్యామిలీ ఆడియన్స్ కోరుతున్నారు.ప్రశాంతంగా సినిమా చూడటానికి వచ్చిన ప్రేక్షకులకు భద్రత కల్పించాలి.. థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులకు ఇబ్బంది కలిగించే ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

## ఆర్టిఏ కార్యాలయాల్లో ఇంకేత కాలం ఈ దోపిడి

**వినియోగదారుల హక్కుల కార్యకర్త,**
**రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు.**

**మన దునియా,హనుమకొండ:ఆగస్టు 29**



: ఆర్టిఏ కార్యాలయాల్లో జరగాల్సిన పనులకు ఇంకెంత కాలం అదనంగా చెల్లింపులు చేస్తూ జేబులు ఖాళీ చేసుకోవాలి అంటున్నారు వినియోగదారుల ఉద్యమకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్ రెన్యువల్, చిరునామా మార్పు లాంటి పనులకు ప్రత్యేకంగా ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే ఆన్ లైన్ లో ఇంటి నుంచే పొందే వీలుగా కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం "సారథి పోర్టల్" తీసుకువచ్చింది. ఈ పోర్టల్ సాయంతో ఎం పరివాహన్ యాప్ లో పలు సేవలను ప్రత్యేకంగా ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటి నుంచి పొందవచ్చని ప్రభుత్వాలు చెబుతున్నాయి కాని ఆచరణలో కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు గా అంతకుముందు ఆర్టిఏ ఆఫీసుల్లో అయ్యే ఖర్చుకు అదనంగా మరొక ఖర్చు వచ్చి చేరిందంటు ఆవేదనను వ్యక్తపరిచారు ఆయన. తన ఆర్ సి బుక్ రెన్యువల్ చేయుటకు ఎం పరివాహన్ యాప్ లో ఓపెన్ చేసి చూస్తే ఆర్ సి బుక్కు వివరాలు ఎంత వెతికినా కనిపించలేదు కారణం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సారథి పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ లోనే చేరినప్పటికీ వాహనదారుల వివరాలను సారథి పోర్టల్ లోకి డేటాను ఎంటర్ చేయకపోవడంవల్ల పోర్టల్ లో మన వివరాలు కనిపించక పోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆర్టిఏ కార్యాలయాల వద్దగల ఏజెంట్లను సంప్రదించగా వారు అవును సార్ ఆ పోర్టల్ లో మన వివరాలు కనిపించడం లేదు ఆఫీస్ టైమింగ్స్ అయిపోయిన తర్వాత సాయంత్రం ఆఫీస్ సిబ్బంది దగ్గరికి వెళ్లి మాన్యువల్ గా సమాచారాన్ని ఎంటర్ చేయించాలని దానికి అదనంగా 400 రూపాయలు ఖర్చవుతుందనగా, అప్పటికే నా ఆర్ సి రెన్యువల్ చేసుకునే తేది అయిపోయి ఫైన్ పడే పరిస్థితి ఉండడం వలన విధిలేని పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి పనిచేయించుకోవడం జరిగిందన్నారు. ఇలా ప్రతిరోజు ఎంతోమంది వినియోగదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్ రెన్యువల్, చిరునామా మార్పు లాంటి పనులకు అదనంగా డబ్బులు చెల్లించి పనులు చేయించు కోవడంతో ఆర్టిఏ ఆఫీసుల్లో పనిచేసే సిబ్బందికి ఇదొక ఆదాయ వనరుగా మారింది కావున వారు సారథి పోర్టల్ లోకి వినియోగదారుల డేటాను అప్ లోడ్ చేసి, అప్ డేట్ చేయటం లేదు కావచ్చు అనిపిస్తుందన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం రవాణా శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి తక్షణమే అన్ని వాహనదారుల సమాచార నమోదుకు తగిన చర్యలు తీసుకోని వినియోగదారులను ఈ దోపిడీ నుంచి రక్షించాలని ఈ ప్రజా ప్రభుత్వం ఆ దిశన తగిన చర్యలు తీసుకొని ప్రజలకు సరైన సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నానన్నారు.

# బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తాం: కలెక్టర్?

**నిజామాబాద్ జిల్లా: మన దునియా: ప్రతినిధి:**

నిజామాబాద్ నగరంలోని బోర్గాం.పిస్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తాం: కలెక్టర్?నగరంలోని బోర్గాం(పి) బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్? భవేష్? మిశ్రా అన్నారు. నిజామాబాద్? : బోర్గశీనగరంలోని బోర్గాం(పి) బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్? భవేష్? మిశ్రా అన్నారు. శనివారం పాఠశాలను సందర్శించారు.



పాఠశాలకు ప్రశంసలు..పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న బోధనా సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోనే ఇతర అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే అత్యధికంగా ఈ పాఠశాలలో 1120 మంది విద్యార్థులు చదువుకోవడం, ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు రావడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా మైదానం లేదని నిర్వాహకులు తెలుపడంతో, స్కూల్?కుకు ఆనుకుని ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. వీటిని సమీపంలో మరో చోటికి మార్చేందుకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా అన్నది పరిశీలించాలని, దీనివల్ల పాఠశాలకు క్రీడా మైదానం వసతి సమకూరడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు వీలవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. బడికి ఆనుకుని ఉన్న ప్రైవేట్ స్థలాన్ని సైతం కొంతమేర సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు పరీక్ష..

భోజనంఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతిని సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఫిజిక్స్, మ్యాథ్స్, ఇంగ్లిష్? సబ్జెక్టులను బోధించి, పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యా బోధనను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. పిల్లలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా బయటి ప్రపంచానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కూడా కల్పించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఏకాగ్రతతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. కలెక్టర్ వెంట డీఈవో అశోక్, మోపాల్ తహశీల్దార్ రేఖ, ఎంఈవో సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు

# సంజీవని ప్రాజెక్టు తదుపరి స్థాయి ఆరోగ్య విప్లవం

**మన దునియా,అరకు:ఆగస్టు 29:-**

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్న దే ప్రజా ప్రభుత్వం సంకల్పం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపోందించేలా చేపట్టిన సంజీవని తో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, అదే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని చెప్పారు. థింసా నృత్యంతో గిరిజన బిడ్డలు గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు.

డ్రోన్లతో అత్యవసర ఔషధాలు, వ్యాక్సీన్లు తరలింపు

ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆసుపత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని సీఎం తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దే 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అల్లూరి జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని చెప్పారు. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించడంతో పాటు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెంచేందుకు అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని, హోమ్‌స్టేల ద్వారా ఆతిథ్యం అందిస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు.

జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్ 3ను తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందని సీఎం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలన్న ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను తయారు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించిందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయని చెప్పారు. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డీఎస్సీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. తొలి సంతకంతో 16 వేల ఉద్యోగాలు ఇస్తే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

బలవంతపు మత మార్పిడులకు కేరాఫ్ అడ్రస్ గొడ్డలి పార్టీ

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారని చంద్రబాబు విమర్శించారు. జే బ్రాండ్లు, కల్తీ మద్యం ద్వారా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుని ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జే బ్రాండ్లను రద్దు చేసి మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో గంజాయి ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు కాఫీ, మిరియాలు వంటి ప్రత్యామ్నాయ పంటలతో గిరిజనులకు ఆదాయ మార్గాలు చూపుతున్నామని తెలిపారు. గ్రూప్-1 పరీక్షల్లో గత పాలకులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్డీఓ స్థాయి అధికారులను ఎంపిక చేసే పరీక్షా పత్రాలను ఓ ఎలక్ట్రీషియన్, ఓ అటెండర్ చేత దిద్దించారని అన్నారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. గత పాలనలో దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బతీశారని, బలవంతపు మత మార్పిడులు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఓ మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి ఇంట్లో జరిగిన ఘటనలను వెల్లడించిందన్నారు. బలవంతంగా మత మార్పిడి చేయించే ప్రయత్నం చేశారని ఆమె చెప్పినట్లు తెలిపారు. బయట హిందువులుగా చెలామణి అవుతూ మతం మార్చే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలను ఎవరూ తప్పుపట్టరని, కానీ బలవంతంగా మత మార్పిడి చేయడం సరికాదన్నారు. గత పాలకుల ఐదేళ్లలో దేవాలయాలపై దాడులు జరిగాయని, వాటి పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. వారి పార్టీలో ఉండాలంటే మత మార్పిడి చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారని ఆరోపించారు. ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు జైలు పాలయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూటకో మాట ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. గతంలో ఏకగ్రీవమని ఇప్పుడు ఎక్కడా కాకూడదనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com